షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 12 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## పల్లెలకు కదిలిన జనం..

# బస్సులు, ట్రైన్‌లు ఫుల్

- మరోవైపు బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో కూడా ప్రయాణికుల సందడి
- సొంతూళ్లకు వెళ్లే వారితో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్‌లు కళకళలాడుతున్నాయి
- పెద్ద సంఖ్యలో ప్రజలు పల్లెబాట పట్టడంతో బస్సులు, రైళ్లన్నీ ఫుల్

హైదరాబాద్

సంక్రాంతి పండుగ సందర్భంగా స్కూళ్లకు వరుసగా సెలవులు రావడంతో హైదరాబాద్ ప్రజలు పల్లెలకు బయలుదేరారు. సొంత వాహనాలు ఉన్న వారు నిన్నటి నుంచే సొంతూళ్లకు పయనమయ్యారు. మరోవైపు బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో కూడా ప్రయాణికుల సందడి నెలకొంది. సొంతూళ్లకు వెళ్లే వారితో - మిగతా3లో



## సీఎం రేవంత్

# జిల్లాల బాట

- వాటిపై ప్రత్యేక దృష్టి
- సంక్రాంతి తర్వాత పథకాలపై స్పీడ్ పెంచేలా ప్లాన్
- ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు రవాణా, గృహజ్యోతి, రైతు రుణమాఫీ పథకాలను అమలు చేసిన రేవంత్ సర్కార్
- ఈ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేవంత్ కీలక నిర్ణయం
- పథకాలకు సంబంధించి సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టబోతున్నారు
- జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సాయం

హైదరాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు రవాణా, గృహజ్యోతి, రైతు రుణమాఫీ పథకాలను అమలు చేసిన రేవంత్ సర్కార్.. కొత్త పథకాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పథకాలకు సంబంధించి సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టబోతున్నారు తెలంగాణ సీఎం. అందుకు కోసం జనవరి 26 తర్వాత జిల్లాల బాట పట్టనున్నారు. జిల్లాలో తిరుగుతూ.. ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే కొత్త పథకాల అమలుపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత పథకాల పై స్పీడ్ పెంచేలా ప్లాన్ సిద్ధం చేశారు. రైతు భరోసా, భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లపై సీఎం రేవంత్ - మిగతా3లో

## ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి

# నిర్మాణానికి శంకుస్థాపన



- గోషామహల్ లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం
- 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా నిర్మాణం జరగాలన్న రేవంత్ రెడ్డి
- ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండాలని సూచన


హైదరాబాద్

కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం దిశగా తెలంగాణ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఆసుపత్రి నిర్మాణంపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా కొత్త ఆసుపత్రికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలను తీసుకోవాలని చెప్పారు. ప్రతిపాదిత స్థలంలో ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ ను సీఎంకు అధికారులు వివరించగా... అందులో మార్పులు, చేర్పులను రేవంత్ సూచించారు. 50 ఏళ్ల అవసరాలను అంచనా వేసి ఆసుపత్రిని నిర్మించాలని చెప్పారు. - మిగతా3లో

## ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోం... కానీ!



- ఫార్ములా ఈ-కార్ రేసులో కేసు నమోదు చేస్తే లొట్టపీసు అనడమేమిటని కేటీఆర్‌పై ఆగ్రహం
- ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న మంత్రి
- ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా కొన్ని పథకాలు ఆలస్యమవుతున్నాయని వెల్లడి
- 57పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు
- జనవరి 26 నుంచి పేదోడు మెచ్చే నాలుగు హామీలు
- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ



## 'ఆప్-దా' నుంచి ఫిబ్రవరి 5న విముక్తి

- ఒక చెడు రాజకీయనేతకు ఎన్ని అవలక్షణాలు ఉంటాయే అన్నీ ఆయనకు ఉన్నాయి
- ఆయన దేశంలోనే నెంబర్ వన్ అవినీతి నేత
- బీజేపీ మేనిఫెస్టో అంటే ప్రధాన మంత్రి గ్యారిటీ
- 'ఆప్-దా' మేనిఫెస్టో తరహాలా ఉండదు
- మేము చేసేదే చెబుతాం"
- కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా



## కేసీఆర్ ప్రభుత్వ

# దోపిడీపై చర్యలు

- మంత్రి ఉత్తమ్ షాకింగ్ కామెంట్స్
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడ్డారు
- రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ప్రత్యేక రెవెన్యూ వ్యవస్థ రాబోతోంది
- వీఆర్వో లు వీఆర్‌ఏలు రాష్ట్రంలో సుమారు 23 వేలమంది ఉన్నారని చెప్పారు. వాళ్లలో 16300 మంది రెవెన్యూశాఖలోకి రావటానికి దరఖాస్తులు చేసుకున్నారు

## ఆ తర్వాతే

# మంత్రివర్గ విస్తరణ

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నాం
- సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయి
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తాం
- ఈ నెల చివరి నాటికి పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తాం
- కార్పోరేషన్ పదవుల భర్తీ నెలలోపు అయిపోతుంది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు పీసీసీ చీఫ్. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ మాట్లాడుతూ.. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు - మిగతా3లో



## రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చు

- రాజ్ ఠాక్రే స్నేహితుడు.. ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు
- ప్రతీకార రాజకీయాలకు తాను పాల్పడను
- అందరి నాయకులతో సానుకూలంగా వ్యవహరిస్తాం
- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు

# కేసీఆర్ ప్రభుత్వ దోపిడీపై చర్యలు



**నల్గొండ :** ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ప్రత్యేక రెవెన్యూ వ్యవస్థ రాబోతోందన్నారు. వీఆర్వో లు వీఆర్ఏలు రాష్ట్రంలో సుమారు 23 వేలమంది ఉన్నారని చెప్పారు. వాళ్లలో 16300 మంది రెవెన్యూశాఖలోకి రావటానికి దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. ప్రెస్ అకాడమీతో చర్చించి త్వరలోనే రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్‌లు ఇస్తామని ప్రకటించారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అథారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోం... కానీ!



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోదని, కానీ ప్రభుత్వ సొమ్మును అప్పనంగా మింగేసిన వారిని మాత్రం వదిలేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఫార్ములా ఈ-రేస్ నిర్వహణలో అవకతవకలకు పాల్పడ్డారని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేస్తే లొట్టపీసు అంటూ కేటీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఏమిటన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో మంత్రులు తప్పులు చేసి... ఇప్పుడు తామేదో చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. మంత్రులు చెబితే తాము కొన్ని పనులు చేశామని పలువురు అధికారులు ఏసీబీ విచారణలో వెల్లడిస్తున్నారని తెలిపారు. ఫార్ములా ఈ-కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఈ కేసులో ఏసీబీ కేసు నమోదు చేయగానే ఈడీ ఎంటర్ అయిందన్నారు.

కేటీఆర్‌ను ఏసీబీ ఎందుకు అరెస్ట్ చేయలేదని బీజేపీ నేతలు అడుగుతున్నారని, మరి ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదో వాళ్లు కూడా చెప్పాలని ఎదురు ప్రశ్నించారు. రైతు భరోసా విషయంలో ఎవరికీ ఆందోళన అవసరం లేదని, సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా వస్తుందని హామీ ఇచ్చారు. ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా కొన్ని పథకాలు ఆలస్యమవుతున్నట్లు చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు**

ఖమ్మం: పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మల్లెమడుగు గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు పట్టాలు అందించారు. లబ్ధిదారుల కోరిక మేరకు వారి ప్లాట్లలోకి వెళ్లి పాలను పొంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ మొదలైందని అన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి పట్టాలు అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, గ్రామ పెద్దలు నిర్ణయం మేరకే అర్హులను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాని వారు ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దని పేదలకు సూచించారు. మరో పదిహేను రోజుల్లో అంటే ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఇచ్చిన మాట ప్రకారం మరో నాలుగు హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు రెండు విడతలుగా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చే కార్యక్రమం, భూమి ఉండి సాగు చేసుకునే ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు, అర్హులైన ప్రతి పేదవాడి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షలు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం చేకూరే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 1వ, 59వ,60వ డివిజన్ల కార్పొరేటర్లు హుస్సేన్ , నిరంజన్, బట్టపోతుల లలితా రాణితో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలకు కదిలిన జనం..
# బస్సులు, ట్రైన్‌లు ఫుల్



-మొదటిపేజీ తరువాయి

బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్‌లు కళకళలాడుతున్నాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు పల్లెబాట పట్టడంతో బస్సులు, రైళ్లన్నీ ఫుల్ అయ్యాయి. నిన్నటి నుంచి ప్రయాణికుల రద్దీ పెరిగింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్సార్టీసీ ప్రత్యేకంగా 6432 బస్సులను నడుపుతోంది. ఎంజీబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరంఘర్ బస్‌స్టాండ్‌లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని జిల్లాలకు 1600 వందల బస్సులు, ఏపీ వైపు 300 ప్రత్యేక బస్సులను నడిపేలా ప్రణాళిక చేశారు.

వారికి మంత్రి పొన్నం హెచ్చరికలు..

అయితే ఈ స్పెషల్ బస్సుల్లో అదనంగా 50 శాతం చార్జీలను వసూలు చేస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. పండగ రద్దీని ఆసరగా చేసుకుని ఎక్కువ చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులను మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎక్కువ చార్జీలు వసూలు చేసే బస్సులను సీజ్ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సంక్రాంతి పండుగకు ఆర్టీసీ బస్సులన్నీ ఫుల్ అయ్యాయి. పండుగ ముందు, తర్వాత కూడా వంద శాతం బుగింక్ పూర్తి అయ్యింది. ఈనెల 20 వరకు బస్సులేవీ ఖాళీ లేకపోవడంతో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే ప్రయాణికుల పరిస్థితి సందిగ్ధంలో పడింది. చేసేదేమీ లేక డబ్బులు ఎక్కువైనా చాలా మంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా ప్రైవేటు బస్సు ఆపరేటర్లు దోపిడీకి పాల్పడుతున్నారు.

పెరిగిన విమాన చార్జీలు...

ఇక సంక్రాంతి సందర్భంగా 366 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు పేర్కొన్నారు. చర్లపల్లి టెర్మినల్ నుంచి ఏపీలోని నర్సాపూర్, కాకినాడ, శ్రీకాకుళం ప్రాంతాలకు 59 ప్రత్యేక రైళ్లను వేశామని అధికారులు చెప్పారు. 11, 12 తేదీల్లో చర్లపల్లి - విశాఖపట్నం - చర్లపల్లి వరకు సాధారణ కోచ్‌లతో 16 రైళ్లను నడిపిస్తున్నట్లు వెల్లడించారు. ఇక అన్‌రిజర్వ్‌కోచ్‌లో వెళ్లే ప్రయాణికులు కౌంటర్ల వద్ద నిరీక్షించాల్సిన అవసరం లేకుండా మొబైల్ యాప్‌లో యూటీఎస్ ద్వారా టికెట్‌లు పొందడానికి అవకాశం ఉందని తెలిపారు. అలాగే పండగ నేపథ్యంలో విమాన ఛార్జీలు మూడు రెట్లు పెరిగాయి. హైదరాబాద్ నుంచి విశాఖకు శని, ఆదివారాల్లో గరిష్టంగా రూ. 17వేల నుంచి రూ. 18 వేల మధ్య టికెట్ ధరలు ఉన్నాయి.

సంక్రాంతి పండుగ వేళ.. ఆ బస్సులపై అధికారుల నిఘా

తెలంగాణలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలు పాటించని బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు. మూడురోజులుగా రవాణా శాఖ అధికారులు తనిఖీలు కొనసాగుతున్నాయి. నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై మూడో రోజులుగా దాడులు కొనసాగిస్తున్నామని అన్నారు. జనవరి 20వ తేదీ వరకు ఈ దాడులు జరుగుతాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 150 ప్రైవేట్ బస్సులపై కేసు నమోదు చేశామని... 15 బస్సులు సీజ్ చేశామని ప్రకటించారు. రాజేంద్రనగర్ ఆరంఘర్ చౌరస్తా వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేస్తున్నామని చెప్పారు.

ఇప్పటివరకు 11 బస్సులపై కేసు నమోదు చేశామని.. ఓ ట్రావెల్స్ బస్సు సీజ్ చేశామని అన్నారు. ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్న వాటిపైనే దృష్టి పెట్టామని అన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని అన్నారు. బస్సు కండిషన్, పర్మిట్, ప్రయాణికుల అసౌకర్యం పైన తనిఖీలో దృష్టి పెట్టామని అన్నారు. చెన్నై, తిరువంతపురం, పాండిచ్చేరి, మంగళూరు, మైసూరు, కన్యాకుమారి బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులను తనిఖీలు చేస్తున్నామని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని రవాణా శాఖ అధికారి సదానందం హెచ్చరించారు.

## సీఎం రేవంత్ జిల్లాల బాట

-మొదటిపేజీ తరువాయి

ఫోకస్ పెట్టారు. పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. కీలక పథకాలకు నిధుల కొరత లేకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఇప్పటికే రైతు భరోసా కోసం రూ. 8 వేల 6 వందల కోట్లను సిద్ధం చేసింది సర్కార్. జనవరి 26 నుంచి రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు జమ కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సాయం అందజేయనున్నారు. దీని ద్వారా దాదాపు 12 లక్షల మంది భూమిలేని వ్యవసాయ కూలీలకు లబ్ది చేకూరనుంది.

వీటితో పాటు జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి నిర్ణయం తీసుకుంది రేవంత్ సర్కార్. గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం రాష్ట్రంలో అనేక మంది పేదలు ఎదురు చూపులు చూస్తున్న పరిస్థితి. వారి కోరిక నెరవేరేలా జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్‌కు సీఎం సూచనలు చేశారు. "జనవరి 26 తర్వాత జిల్లాల పర్యటనకు వస్తా.. ఆకస్మిక తనిఖీలు చేస్తాను" అంటూ అధికారులు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు.

## ఆ తర్వాతే మంత్రివర్గ విస్తరణ

-మొదటిపేజీ తరువాయి

ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు. వచ్చే 20 ఏండ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని హైకమాండ్ గట్టి వార్నింగ్ ఇచ్చిందని తెలిపారు. ఈ నెల చివరి నాటికి పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తామని తెలిపారు. కార్పోరేషన్ పదవుల భర్తీ నెలలోపు అయిపోతుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

## ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

-మొదటిపేజీ తరువాయి

ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండాలని, ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా కనెక్టివిటీ రోడ్లు ఉండాలని అన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర సదుపాయాలను అవసరమైనంత మేర కల్పించాలని చెప్పారు.

## నోటీసులతో హైడ్రా సరేనా

**హైదరాబాద్ :** హైడ్రా అధికారులు తొలుత హడావిడి చేశారు. దానిని చూసి అందరూ నిజమేనని అనుకున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలన్నీ కూలిపోతాయని భావించారు. కానీ అది భ్రమేనని తేలింది. ఎందుకుంటే అనేకమంది రాజకీయ నాయకులు అక్రమ కట్టడాల జోలికి ఇక హైడ్రా వెళ్లే అవకాశాలు కనిపించడం లేదు. బిల్డర్లు, సాధారణ ప్రజలకు చెందిన ఆస్తులపై మాత్రమే హైడ్రా బుల్ డోజర్లు దూసుకెళుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే కొత్తలో హైడ్రా అధికారులు చూపిన ఉత్సాహం మాత్రం ఇప్పుడు కనిపించడం లేదు. పైగా రాజకీయ నేతల ఆక్రమణలను కూడా వదిలేది లేదని చెప్పిన అధికారుల కనీసం వాటికి నోటీసులు ఇచ్చే ప్రయత్నం కూడా చేయకపోవడంతో వాటి కూల్చివేతలు భ్రమేనని తేలింది.. ఒవైసీకి చెందిన కళాశాల అక్రమ నిర్మాణమని గతంలో హైడ్రా అధికారులు ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ నేత మల్లారెడ్డికి చెందిన కళశాల భవనాలు కూడా ఆక్రమణ చేసినవేనని నిర్థారించినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. కానీ కళాశాలలకు సెలవుల సమయంలో వాటిని కూల్చివేస్తామని, విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం కూల్చివేయడం లేదని నాలుగైదు నెలల క్రితం ప్రకటించారు. జనం కూడా నిజమేనని అనుకున్నారు. ఇది రాజకీయంగా కూడా విమర్శలు పెద్దయెత్తున విమర్శించాయి. ఒవైసీ బ్రదర్స్ కూడా హైడ్రాపై నిప్పులు చెరిగారు. చెరువులను ఆక్రమించి నిర్మించారనుకుంటే ముందు సచివాలయాన్ని కూల్చివేయాలని కూడా వారు సవాల్ విసిరారుఅయితే ఇటీవల కాలంలో ఒవైసీ సోదరులు అధికార కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. రేవంత్, ఒవైసీ సోదరులు కలసి ఈ మధ్య ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరలోనే పాతబస్తీకి చెందిన ఎంఐఎం ఎమ్మెల్యేలతో తాను సచివాలయంలో సమావేశమై అక్కడి సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. అంత వరకూ ఓకే కానీ, ఎన్నికల వరకే రాజకీయాలు అని, తర్వాత తామంతా భాయ్.. భాయ్ అని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడంతో ఇక హైడ్రా బుల్ డోజర్ రాజకీయ నేతల అక్రమ నిర్మణాల వైపు వెళ్లదని చూచాయగా అర్థమయింది. దీంతో పాటు ప్రయివేటు సంస్థలకు చెందిన ఆస్తులపైనే ఎక్కువ దృష్టిపెడుతూ తామేంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు బిల్డప్ ఇస్తుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. హైడ్రాకు కూడా రాజకీయ రంగు పులుముకుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అలాగే మల్లారెడ్డి కళాశాల విషయంలోనూ అదే జరగొచ్చు. అందుకే హడావిడిగా చేసే ఆర్భాటపు ప్రకటనలను నమ్మితే ఇలాగే ఉంటుందని సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. ఎఫ్.టి.ఎల్. బఫర్ జోన్ పరిధిలో ఉన్నవాటిని కూల్చివేస్తామన్న హైడ్రా అధికారులు ఇప్పుడు పీచే ముడ్ అన్నట్లుగానే కనపడుతుంది.

## అన్ని పార్టీలు బల్దియాపై గురి...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పటి నుంచే ఎత్తుకు పైఎత్తులు వేస్తోంది.ఎట్టి పరిస్థితుల్లో హైదరాబాద్ మేయర్ పీఠం కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ పరిధిలోని సీట్లన్నీ గెలుచుకున్న బీఆర్ఎస్..అదే సత్తా చూపించి ఉఊఓఅ ఎన్నికల్లో కూడా పైచేయి సాధించాలని ప్లాన్ చేస్తోంది. అర్బన్ ఏరియాల్లో పట్టున్న బీజేపీ ఈసారి బల్దియా ఎన్నికలపై పెద్ద కసరత్తే చేస్తోంది. ఇక పాత పట్నంలో బలంగా ఉన్న ఎంఐఎం మేయర్ పీఠం విషయంలో కింగ్ మేకర్‌గా ఉండేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంది.అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌పై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి..గ్రేటర్ హైదరాబాద్‌లో పొలిటికల్ వ్యవహారాలను తన కంట్రోల్‌లోకి తెచ్చుకునేందుకు వ్యూహాలు రచిస్తూనే ఉన్నారు. హస్తం పార్టీ హైదరాబాద్‌లో బలహీనంగా ఉండటంతో..గ్రేటర్ పరిధిలోని కొంతమంది నేతల చేరికలతో బలోపేతం చేసే ప్రయత్నం చేశారు. ఉఊఓఅ మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు ఇప్పటికే హస్తం గూటికి చేరారు.మేయర్ పీఠాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్. బడ్జెట్‌లో ప్రత్యేకంగా 10 వేల కోట్లు కేటాయించి..మూసీ సుందరీకరణ వంటి అంశాలతో ముందుకు వెళ్తున్నారు. మరోవైపు పొలిటికల్‌గా కూడా..ఆచితూచి వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్‌లో ఎంఐఎం సపోర్ట్ లేనిదే వర్కౌట్ అయ్యే పనికాదనే ఆలోచనతో..వారితో సఖ్యతగా ఉంటున్నారు. ఎంఐఎంతో కలుపుకొని వెళ్లే దిశగా అడుగులు వేస్తున్నారు.ఇప్పటికే పార్టీ క్యాడర్‌ను కూడా అప్రమత్తం చేసే దిశగా..పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వరుస సమీక్షలు చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 150 డివిజన్లకు గాను..40 డివిజన్లకుపైగా ఓల్డ్ సిటీలోనే ఉంటాయి. ఇవన్నీ కూడా ఎంఐఎంకు కంచుకోటగా ఉంటాయి. మ్యాజిక్ ఫిగర్ 75ను అందుకోవాలంటే కాస్త కష్టమయ్యే పనే. అందుకే అవసరమైతే ఎన్నికల ఫలితాల తర్వాత ఎంఐఎంతో కలిసి అయినా సరే మేయర్ పీఠం దక్కించుకోవాలని కాంగ్రెస్ గట్టి కసరత్తు చేస్తుంది.

# ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మేధావుల సంఘీభావ సదస్సు





**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 11:** మాదిగ మేధావుల వేదిక, మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మేధావుల సంఘీభావ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి మాదిగ మేధావుల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ కాశీం అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేధావుల తరపున జయప్రకాష్ నారాయణ ప్రొఫెసర్ హరగోపాల్ ప్రొఫెసర్ కోదండరాం,ఆంధ్రజ్యోతి దిన పత్రిక మాజీ ఎడిటర్ కె శ్రీనివాస్ నందిని సిద్ధారెడ్డి దేశపతి శ్రీనివాస్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ రావు ప్రొఫెసర్ ఈసం నారాయణ తదితర మేధావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్ సమన్వయంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# చేనేత కళాకారుల పాలాభిషేకం





**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 11:** ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చిత్రపటాలకు శనివారం ఆలేరు లోని కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు సిల్క్ సంఘం అధ్యక్షుడు పద్మశ్రీ చింతకింది మల్లేశం ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు గట్టు రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల వ్యవస్థ పట్ల ఉన్నతమైన ఆలోచనలు చేసి నేతన్నలకు 168కోట్ల రూపాయలు చేయూత గా విడుదల చేసినందుకు గాను అభినందిస్తూ పాలాభిషేకం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. యార్న్ సబ్సిడీపై సంవత్సరానికి నేతన్న కు చేయూత పథకం కింద 24 వేల రూపాయలు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్రిఫ్ట్ పథకం గతంలో 36 నెలల గడువు తో ఉండగా ఇప్పుడు దాన్ని 24 నెలలకు కుదించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. చేనేత బీమా యధావిధిగా కొనసాగుతుందని జౌళి శాఖ ఆదేశాలు ఇవ్వడం పట్ల హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ఎ ఎజాస్ ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వరరాజు పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు బాలస్వామి బేతి రాములు బింగి నరసింహులు బడుగు జహంగీర్ గుజ్జ అశోక్ బేతి శ్రీనివాస్ రచ్చ హనుమంతు మెరుగు శ్రీధర్ చిట్టిమిల్ల ఉదయ్ కుమార్ బొంతపల్లి మధు చింతకింది రామానుజం పాశికంటి ఉపేందర్ అమృతం నరసింహులు ఎలగందుల సిద్ధులు భోగ సంతోష్ ఎలగందుల యాదగిరి రచ్చ దత్తు భోగ వెంకటాచలం పాము మార్కండేయ రచ్చ సత్యనారాయణ చింతకింది మార్కండేయ రచ్చ వెంకటేష్ చింతకింది గిరి తదితర పద్మశాలి చేనేత కార్మిక సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు.

## బెస్ట్ డివోషనల్ డైరెక్టర్ గా డా.కావూరి శ్రీనివాస్ శర్మ



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 11:** ఉప్పల్ నియోజకవర్గ ఏ ఎస్ రావు నగర్ లోని కావూరి శర్మ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో (డా.కావూరి శ్రీనివాస్ శర్మ) బెస్ట్ ఆధ్యాత్మిక లఘు చిత్ర దర్శకులు గా ఎన్నిక కావడం ఎంతో ఆనందదాయకమైన విషయమని వారు తెలియజేశారు. ఇంతకు ముందు నాలుగు లఘు చిత్రాలకు రచనా, చారిత్రక పరిశోధన స్క్రీన్ ప్లే దర్శకత్వం చేపట్టిన కావూరి గారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి మూడు నంది అవార్డుల ను అందుకున్నారు,అలాగే (బుద్ధవనం) పైన లఘు చిత్రం కు ఢిల్లీ లో అవార్డు అందుకున్నారు,అలాగే ప్రైవేటు సంస్థల నుంచి మరో రెండు లఘు చిత్రాల నుంచి 8 నంది అవార్డుల ను అందుకున్నారు ఈసారి ప్రాచీన దేవాలయం లఘు చిత్రానికి ఉత్తమ బెస్ట్ ఆధ్యాత్మిక దర్శకుడి గా అవార్డు ను వచ్చేనెల ఫిబ్రవరి 9 న జరగబోవు మెగా ఈవెంట్ లో ఈ అవార్డు ను శర్మ అందుకోబోతున్నారు అలాగే కొన్ని సినిమాలకు పాటలు రచన సహకారం అందించి తన నటనతో పాటు గా వెలుగులోనికి కూడా వస్తున్న డా.కావూరి శ్రీనివాస్ శర్మ కు ప్రజలందరూ వారి మద్దతు ఆశీస్సులు తెలియజేయాలని ప్రజలిచ్చే మద్దతుతో భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానంలో ఉండి ప్రజానీకానికి భవిష్యత్తు సమాజానికి అవసరమైన పాటలు రచనలు కవితలు అందిస్తానని వారు తెలియజేశారు

### మండల వ్యాప్తంగా ఘనంగా

## గోదా దేవి కళ్యాణ మహోత్సవ వేడుకలు



– అశేష భక్తి శ్రద్ధలతో పాల్గొన్న భక్తజనం

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 11:** మల్లాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో గోదా దేవి కళ్యాణ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, మొగిలిపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో, రాఘవ పేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో అత్యంత వైభవంగా గోదాదేవి కళ్యాణ వేడుకలను వేదోచ్చారణల నడుమ భక్తి శ్రద్ధలతో పురోహితులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు అశేష ప్రజానీకం పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో



స్వామివారిని,అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల సమయంలో పిల్లల పై శ్రద్ధ వహించండి - ప్రమాదాలను నివారించండి.

పి ఆర్ టీ యూ మరిపెడ మండల శాఖ

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి జనవరి 11:** పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని,ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని పిఆర్ టీయూ మరిపెడ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ లు ఒక ప్రకటనలో విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని వారు అన్నారు.పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించవద్దని,ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లాలని అన్నారు. మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దని,ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుసన్నల్లో ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలని,వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలని,ఖాళీగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తి గల అంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన అంశాలపై శిక్షణ ఇప్పించాలని,తల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి ఉత్తమ పౌరులుగా ఎదిగేలా ప్రోత్సాహం అందించాలని అన్నారు.



## హుజురాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షులుగా తూర్పాటి రాజు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 11:** ఎబివిపి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బీజేపీ వివిధ సంస్థల్లో ఎబివిపి 2010 లో కార్యకర్తగా మొదలయి ఆర్ ఎస్ ఎస్ పట్టణ సహాయ కార్యదర్శిగా, టెక్నికల్ కన్వీనర్ గా లో ఎదులాపురం ఖండ శారీరక్ గా బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ హుజురాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘంగా పని చేసి నిరంతరం సంస్థ అభివృద్ధి కోసం పాటు పడి నేడు బీజేపీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులుగా నియమితులయ్యారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి జిల్లా నాయకులకు పట్టణ నాయకులకు బిజెపి పట్టణ అధ్యక్ష ఎన్నికకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## హుజురాబాద్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 11 :** పట్టణంలోని చేనేత సంఘం ఆవరణలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ౌ%. తెలంగాణ ప్రభుత్వం చేనేత పరిశ్రమలోని చేనేత పారిశ్రామికుల సంక్షేమం ఆర్థికాభివృద్ధికి చేనేత అభయ హస్తం లో భాగంగా 'నేతన్న పొదుపు' త్రిఫ్టుఫండ్ పథకం, 'నేతన్న భద్రత, వయస్సుతో నిమిత్తం లేకుండా బీమా మరియు ఎక్స్ గ్రే షియా పథకం 'నేతన్న భరోసా' నేత పారిశ్రామికునికి అనుబంధ కార్మికులకు లబ్ధి చేకూర్చే పథకాలు ఫిబ్రవరి నుండి అమలు చేస్తున్నందుకు గాను వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు ఎలిగేటి ఉపేందర్ పర్సన్ ఇంచార్జి, వేముల యాదగిరి,గుండేటి మహాదేవ్, మంచికట్ల వెంకటయ్య,మండల సత్యనారాయణ, కుడికాల ప్రభాకర్, మంచికట్ల సుమలత,మంచి కట్ల వాణి పర్సన్స్ ఇన్చార్జి సంఘం నేత పారిశ్రామికులు, బాపూజీ నేత పారిశ్రామికులు, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన ఈ సి నగర్ నూతన కార్యవర్గం



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 11:** ఉప్పల్ నియోజకవర్గ చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ నూతన కార్యవర్గం ఏ యస్ రావు నగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాలనీకి సంబంధించిన పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో బారాస పార్టీ నాయకులు మహేష్ గౌడ్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ పద్మిని కార్యదర్శి జగ్గ రాజు కోశాధికారి ఇందిరా ఆనంద్ గౌడ్, బిక్షపతి, సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 11:** ఉప్పల్ గణేష్ నగర్ లోని శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయం 19వ వార్షికోత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం 19వ సుదర్శన యాగం ఘనంగా నిర్వహించారు. సుదర్శన యాగంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ ప్రేమికుని కి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 11:** ఎల్లారెడ్డి పేటకు చెందిన పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారానికి ఎన్నికయ్యాడుఅట్టి అవార్డును హైదరాబాదులో అందుకున్నాడు. గత 14 సంవత్సరాలుగా మొక్కలను పెంచుతూ, మొక్కలను పంచుతూ పర్యావరణ పరిరక్షణ కు కృషి చేసినందుకు ఈ పురస్కారం లభించినట్లు అవార్డు గ్రహీత దుంపెన రమేష్ తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన చేర్యాల మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 11:** హైదరాబాదులోని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ను వారి నివాస గృహ మైన ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు రాజలింగం తో పాటు వారి తనయుడు జనగామ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఎల్వోసి సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు సేవలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, అనంతరం రాజలింగం ఉప ముఖ్యమంత్రి భట్టి తో చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం మాట్లాడడం జరిగిందని దానికి ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నాగపురి రాజలింగం గౌడ్ సారధ్యంలోని చేర్యాల డివిజన్ సాధ్యమవుతుందని వారు తెలియజేయడం జరిగిందన్నారు.

## ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు





**షణ్ముఖ వెలుగు న్యూస్ మల్లాపూర్ ప్రతినిధి జనవరి 11:** మల్లాపూర్ మండలంలో ఇటీవల మృతి చెందిన పలు బాధిత కుటుంబీకులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం రోజున పరామర్శించారు. మండలంలోని రాఘవ పేట, చిట్టా పూర్, గుండం పల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన అడువాలా రాజన్న, బొల్లె మల్కవ్వ, సిహెచ్ సత్యమ్మ, చిట్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లాల రాజేష్ తండ్రి ఎలాల రెడ్డి, గుండం పల్లి గ్రామానికి చెందిన గొర్రె రాజం ల కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పొన్నాల అంజిరెడ్డి, కంది బుచ్చిరెడ్డి, కొత్తపెల్లి రాజేందర్, పెంచరాల చిన్నారెడ్డి, కృష్ణయ్య, నాయకులు అంతడుపుల నరసయ్య, సిరికొండ గంగారెడ్డి, అంతడుపుల గంగాధర్, హరీష్ ,రాకేష్, రాజ్ కుమార్, శివప్రసాద్, పెద్దాపురం రమేష్, తోట లక్ష్మారెడ్డి, సిహెచ్ దశరథం, గోల్కొండ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## సావిత్రి భాయి పూలే నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 11:** సావిత్రి భాయి పూలే నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం విఆర్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి భాయి అడుగుజాడల్లో విద్యార్థినిలు విద్యతో పాటు సాంస్కృతిక రంగాల్లో రాణించినపుడే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని చెప్పారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు భారతమ్మ బట్టి కారి స్వరూప లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మాధానీ నవీన్ గాడిపల్లి ప్రశాంత్ రేగోటి ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ నాయకులు కాముని ప్రణయ్ కంతి విక్రమ్ రాజు విఆర్ కళాశాల ప్రిన్సిపాల్ అయ్యప్ప కుంతావత్ కమలాకర్ కే మధు ఏ పరుషరాములు సునంద మదన్ మానస జ్యోతి కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రెన్ స్ట్రోక్ తో ఫీల్డ్ అసిస్టెంట్ పులి రాజు మృతి




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 11:** ఎల్లారెడ్డి పేట మండలం హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన పులి రాజు బ్రెయిన్ స్ట్రోక్ తో శనివారం రాత్రి మృతిచెందాడు. రాజుకు బ్రెన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాదు లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడు రాజు గ్రామంలో ఈ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. రాజు మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

# రాజకీయంగా నా ఉన్నతిని తట్టుకోలేక నే తప్పుడు ఆరోపణలు

### నేనేంటో నా నియోజక వర్గ ప్రజలకు తెలుసు

### ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, జనవరి 11:** రాజకీయంగా నా ఉన్నతిని తట్టుకోలేక నే భూ కబ్జా ఆరోపణలతో తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు, గత 25 ఏండ్లు గా పేద ప్రజలకు వైద్యం చేస్తూ సూర్యాపేట చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజల మన్ననలు అందుకున్న నేను ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలనే ఉద్యేశ్యంతో 1000 గజాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది కానీ కొంతమంది వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వ విప్ పదవిలో వున్న నా పై తప్పుడు ఆరోపణలతో నా ప్రతిష్టను దెబ్బ తీసే చర్యలకు పాల్పడ్డ సదరు వ్యక్తులపై న్యాయస్థానం ద్వారా తగు చర్యలు తీసుకునే వరకు న్యాయ పోరాటం చేస్తా అన్నారు. నేనేమిటి అనేది సూర్యాపేట పట్టణ వాసులకు, డోర్నకల్ నియోజక వర్గ ప్రజలకు తెలుసు ఇలాంటి తప్పుడు కూతలు ప్రజలు నమ్మరని అన్నారు

# విజయవంతంగా జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు





**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 11:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు శనివారం విజయవంతంగా నిర్వహించామని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ అనాదిగా వస్తున్న భారతీయ సంస్కృతికి ప్రతీకలు రంగ వల్లులు అని,జిల్లా స్థాయి ముగ్గుల పోటీలను శ్రీ రంగాపురంలో నిర్వహించడం ఆనందదాయకమని,ఈ ముగ్గుల పోటీలలో మహిళలు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలపడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథుల ద్వారా ప్రథమ బహుమతి శివమ్మ వనపర్తి,ద్వితీయ బహుమతి సునీత పెబ్బేరు,తృతీయ బహుమతి ఉషారాణి శ్రీరంగాపురం విజేతలకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక సభ్యులు జన జ్వాల,చంద్రశేఖర్,జయంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రాములు యాదవ్,బీరం రాజశేఖర్ రెడ్డి, వెంకటయ్య,రాముడు,పర్వతాలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డె ఓబన్న 218వ జయంతి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 11:** పెబ్బేరు పట్టణంలో శనివారం స్వాతంత్ర్య పోరాట యోధుడు వడ్డె ఓబన్న 218వ జయంతి సందర్భంగా వడ్డెర సంఘం జిల్లా నాయకుడు వడ్డె ఈశ్వర్ ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటీష్ వారు పంటలు పండకున్నా పన్నులు కట్టాలని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంటే సైరా నరసింహారెడ్డి సైన్యాధికారిగా ఉన్న వడ్డే ఓబన్న వారిపై మెరుపు దాడులు చేశారు. 1846 అక్టోబర్ 6న జగన్నాథ కొండ వద్ద భీకర పోరాటంలో ఓబన్న చివరి వరకు పోరాడి వీర మరణం పొందారు. అటువంటి మహనీయుడి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అధికారికంగా ప్రకటించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వడ్డెరుల చిరకాల ఆకాంక్ష ఎస్టీ సాధన డిమాండ్,సంచార జాతుల మైన మేము రాళ్లు కొట్టి జీవనం కొనసాగిస్తున్నాం కాబట్టి 50 ఏళ్లకే ఫించన్లు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రమేష్, ఉపాధ్యక్షుడు బలరాం, యూత్ అధ్యక్షుడు వడ్డె అంజి,పట్టణ అధ్యక్షుడు, వడ్డె నరేష్ ,వడ్డెర సంఘం నాయకులు యాదగిరి, రామకృష్ణ ,రాజు, ఎల్ల స్వామి, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, విజయ్, నాగన్న, తిరుపతయ్య, రాము,జనార్ధన్ ,రఘు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా

# క్షమాపణ చెప్పాలి - మొలుగూరి సదయ్య



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 11:** హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కేంద్రంలో ఓ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం కౌశిక్ రెడ్డి పైన దాదాపు 30 తప్పుడు కేసులు నమోదు చేశారని అసత్య ఆరోపణలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య లు జమ్మికుంట లో మీడియా మిత్రులతో మాట్లాడుతూ... గతంలో పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను పేలుస్తానని అనగా ఆరోజు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో కేసులు నమోదు చేయడం జరిగింది, శనివారం రోజున పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే గా ఎన్నికల ప్రచారంలో నియమ నిబంధనలు ఉల్లంఘించినందుకు మరియు ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత ఒక ఎమ్మెల్యే మాట్లాడే విధంగా కాకుండా అన్ పార్లమెంట్ విధానాన్ని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని,రాష్ట్ర ముఖ్యమంత్రి పై తప్పుడు ఆరోపణలు మరియు అతడు చట్టాన్ని ఉల్లంఘించినందుకు మాత్రమే అతని పైన మరియు ప్రవర్తన పైననే కేసులు నమోదు అయినాయని నిజంగా చిత్తశుద్ధి ఉంటే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని గెలిపించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడాలని ఈ సందర్భంగా సలహా ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని చెప్పడం జరిగింది. పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పైన తప్పుడు ఆరోపణలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

## ప్రాథమిక సహకార సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరణ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 10:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో పీ ఏ సీ ఎస్ అధ్యక్షులు పొనగంటి సంపత్ జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మరియు జమ్మికుంట మునిసిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఆవిష్కరించారు వీరితో పాటు పీ ఏ సీ ఎస్ వైస్ ఛైర్మన్ మామిడాల తిరుపతి రెడ్డి డైరెక్టర్లు రాజయ్య తిరుపతి దేవేందర్ తిరుపతి లక్ష్మణ్ రాజయ్య సహకార సంఘం సిబ్బంది, హుజూరాబాద్ పట్టణ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మహనీయురాల్లా జయంతి మాసోత్సవాలు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జనవరి 11:** జగిత్యాల జిల్లా, భీమారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రి బాయి పూలే, ఫాతిమా షేక్, జిజియా బాయ్, రామ బాయి అంబేద్కర్ మహిళా మహనీయురాల్లా జయంతి మాసోత్సవాలు బామ్ సేఫ్, భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి “బామ్ సేఫ్” జిల్లా ఇంచార్జి రెవెల్లి రవీందర్, మెట్ పల్లి డివిజన్ ఇంచార్జి ప్రధాన వక్త నల్ల పురుషోత్తం, బీ వై ఎమ్ రాష్ట్ర అధ్యక్షులు దయ్య రఘువీర్, ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళా మహనీయురాళ్లు మహిళలకు ఎంతో ప్రేరణ దాయక మని, వారి ఆలోచన విధానంతో మహిళలు ముందుకు వెళ్ళాలి, సమానత్వం తో ముందుకు వెల్లాలని కోరడం జరుగుతుంది. కార్యక్రమంలో మహిళా ఉద్యోగులకు, మహిళా సంఘాల నాయకులకు శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమం లో ఎద్దండి భూమయ్య గుగ్గిల్ల రవి గౌడ్ పిట్టల నారాయణ బద్ధం వినయ్ బోయిని గంగ నర్సయ్య నల్ల గణేష్ బండ పెల్లి గంగరాజం తదితరులు పాల్గొన్నారు

## వెయ్యి గొంతులు లక్ష డప్పుల

# జిల్లా సన్నాహక సమావేశం విజయవంతం చేద్దాం......

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 11** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 19 న జరిగే వెయ్యి గొంతులు లక్ష డబ్బులు, జిల్లా సన్నాహక సమావేశానికి మద్దతుగా ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి అంకెల రాజు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఫిబ్రవరి 7 న ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే వెయ్యి గొంతులు లక్ష డబ్బులు కార్యక్రమానికి మద్దతుగా హనుమకొండ జిల్లా సన్నాహక కార్యక్రమానికి హాజరవుతున్నారని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వానికి మాదిగల ఆవేదన తెలియజేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా సన్నాహక పోరాట ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. మాదిగల ఉద్యమం చివరి అంకానికి చేరుకున్నదని విజయం సాధించడం మన ముందున్న లక్ష్యం అని అది త్వరలో నెరవేరుతుందని అన్నారు. జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు మాదిగ దండోరా నాయకులు డప్పు కళాకారులు మాదిగ ప్రజలు ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఒక్కరు మాదిగ సోదరులు డబ్బులతో వచ్చి నైపుణ్యత ప్రదర్శించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి శనిగరపు మాదిగ, జిల్లా నాయకులు నదునూరి ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇనుముల చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రమేష్ మాదిగ, మండల నాయకులు ఇసంపల్లి ప్రభాకర్ మాదిగ, నాయకులు కోడేటి మొగిలి మాదిగ, ఆకునూరి సారంగం మాదిగ, అంకిల రాజమల్లు మాదిగ, రామంచ దేవానందం మాదిగ, కొయ్యడ రాములు మాదిగ, అంబటి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల విప్లవ పోరాట మహా యోధుడు లెనిన్

సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి




**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 11:** ప్రపంచ పీడిత ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన విప్లవ మహా యోధుడు లెనిన్ అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ చిర్ర సూరి అన్నారు. నర్సంపేట అమరవీరుల స్థూపం వద్ద జనవరి 21 న హైదరాబాదులో జరుగు "లెనిన్ శత వర్ధంతి సభ" జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్ దోపిడీ అణిచివేత లకు వ్యతిరేకంగా మట్టి మనుషులైన రష్యన్ ప్రజలను విప్లవకారులు గా మార్చి ప్రపంచంలో మొట్టమొదటి విప్లవ సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేశాడని అన్నారు. చిన్నతనం నుండి కష్టపడుతూ ఉన్నత విద్యను అభ్యసించి తాడిత పీడిత ప్రజల కోసం అనేక విలువైన పుస్తకాలను అద్భుతంగా రచనలు చేశారని గుర్తు చేశారు. లెనిన్ జీవితాంతం చేసిన కృషి రచనలు ప్రపంచ పీడిత ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. భారతదేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న సామ్రాజ్యవాద నయా ఉదారవాద ఆర్థిక విధానాలు దేశ ప్రజల మూలుగులను జలగళ్లా పీల్చుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది శ్రమజీవులు తమ శ్రమను అమ్ముకొన్న వస్తున్న సంపాదన తమ కుటుంబాల పోషణ కే సరిపోవటం లేదని అప్పుల పాలై ఆత్మహత్యలు వలసలు పోవడం జరుగుతుందన్నారు. మరోవైపు దేశంలో క్రోనీ కాపిటల్ లిస్టులు దేశ సంపదలో 80%తమ సొంత సంపాదనగా మార్చుకోవటానికి మోడీ సర్కార్ సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. రోజురోజుకి పెరుగుతున్న పేద ,ధనిక అంతరాలను నిర్మూలించడానికి లెనిన్ చూపిన సోషలిస్ట్ విప్లవ మే ఏకైక పరిష్కారమని అన్నారు. అందుకు లెనిన్ అన్ని వర్గాల పీడిత ప్రజలకు పోరాట దిక్సూచి లా నిలిచారని కొనియాడారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 21న జరుగు లెనిన్ శత వర్ధంతి సందర్భంగా నిర్వహించే సభకు మాస్ లైన్ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, తో పాటుగా భార్గవ, ఎన్ వేణుగోపాల్, కేజీ రామచంద్రం పోటు రంగారావు తదితరులు ప్రసంగించనున్నారని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు మైదం పాణి , నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నర్సింహారావు , డివిజన్ నాయకులు ధార లింగన్న , జవహర్ లాల్ , జి. రవి , పృథ్వీరాజ్ ర , శేఖర్ , కుమార్ , అశోక్ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడికి సన్మానం..




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి జనవరి 11:** ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ రజియోద్దీన్ అక్తర్ జానీ ఎన్నికైన సందర్భంగా శనివారం ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు శాలువా, గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్తర్ జానీ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీమోద్దీన్ రెహమాన్, మదర్, ఫిరోజ్ సల్లు, ఖలీమ్ ముఖీమ్ సుమేర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్సంగ సధనం లో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి.



ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని సత్సంగ సదనములో హాల్ నూతన భవన నిర్మాణం,హాల్ నిర్మాణానికి 25 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించాలని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. కేకే మహేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి ద్యాప దేవయ్య లు కలిసి వినతిపత్రం అందజేశారు. నేతల కోరిక మేరకు నిధులు ఇప్పించడానికి కేకే మహేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి

ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఖానా పురం లక్ష్మణ్



షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 11: బ్రతుకు దెరువు కొరకు ముంబై కి వెళ్లి భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ భవనం నుండి క్రింద పడి ఇటీవల మరణించిన కానాపురం రాజు కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆయన మాట్లాడుతూ పేదరికంలో ఉన్న కుటుంబంలో భర్త మరణంతో మృతుని భార్య ఇద్దరు పిల్లలను పోషించేందుకు భారంగా మారిందని, ప్రభుత్వం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని థామస్ ప్రభుత్వాన్ని కోరారు. మృతుడు రాజు భార్య ఉష ,కుమారుడు గణేష్ కూతురు గాయత్రి ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అందే చంద్రయ్య, అందె బాబు, రమేష్, సత్తయ్య సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 11:** మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తి దాయకమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలకు ఎమ్మెల్యే మాధవరెడ్డి హాజరై ఓబన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలని తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరించుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి, విలువలు తెలుస్తాయని అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వార్థ ప్రయోజనాలతో బ్రతికే సమాజంలో ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు , కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

## అనాథ వృద్ధుల సేవలకు మల్లు గారి నర్సయ్య గౌడ్ కు నంది పురస్కారం



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 11:** గత కొంత కాలంగా మా అనాథ వృద్ధాశ్రమం ఏర్పాటుతో అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వారికి సేవలందిస్తున్న సేవలకు గాను గంభీరావు పేట కు చెందిన మళ్ళుగారి నర్సాగౌడ్ తెలుగు వెలుగు నంది అవార్డు ను అందుకున్నారు. తెలుగు వెలుగు సాహితి కళా వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పరిష్కరించుకొని విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు నంది జాతీయ అవార్డును త్యాగరాయ గాన సభలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లు నర్సాగౌడ్ చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అవార్డును అందుకున్నారు.

గత 46 సంవత్సరాలు గా చేస్తున్నవివిధ రకాల విశిష్ట సేవలను ప్రశంసిస్తూ సేవా రంగంలో మరింత ఉత్సాహంగా స్ఫూర్తిదాయకమయిన సేవలను సమాజానికి అందించాలని ఈ సేవలు ముమ్ముందు మరింతగా కొనసాగించాలని కోరుతూ నంది అవార్డును నిర్వాహకులు అందిస్తున్నట్లు తెలిపారు.అనేక సాహితీ, సాంస్కృతిక, విద్యా, వైద్య, కళా సేవా రంగాల్లో నిర్విరామంగా స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న ప్రత్యేకమైన సేవలకు ప్రశంసగా నంది అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని నంది అవార్డు గ్రహీత నర్సయ్య గౌడ్ తెలిపారు. జాతీయ స్థాయి నంది అవార్డు పొందడానికి సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయులకు మళ్లుగారి నరసాగౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## కళ్ళెపు వెంకటనారాయణ ఇంట్లో దొంగతనం చేసిన నిందితుడు అరెస్టు

**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి జనవరి 11:** ఖానా పురం మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన కళ్ళెపు వెంకట నారాయణ ఇంట్లో దొంగతనం చేసిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ రఘుపతి తెలిపారు.

**ఎస్సై కథనం ప్రకారం...**

కళ్ళెపు వెంకట నారాయణ ఇంట్లో దొంగతనం ఈ నెల మొదటి వారంలో దొంగతనం జరిగిందని సుమారు 13 గ్రాముల బంగారు ఆభరణాలు 32 తులాల వెండి ఆభరణాలు పోయినట్లు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఖానా పురం హనుమాన్ బస్టాండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అట్టి వ్యక్తిని విచారించగా అతని పేరు రాపోలు చింటూ కొమ్మల గ్రామం, ప్రస్తుతం నర్సంపేట వడ్డెర కాలనీలో ఉంటున్నాడు. అతని వద్ద నుండి 10 వేలు రూపాయలు నగదు, 32 తులాల వెండి ఆభరణాలు స్వాధీన పర్చుకోని నిందితుడిని కోర్టు లో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

## కీ.శే.కత్తి తిరుపతమ్మ కు ఘనంగా నివాళులు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 11:** నర్సంపేట పట్టణం లో ఏఐసీసీ నేషనల్ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి మాతృమూర్తి కీ.శే.కత్తి తిరుపతమ్మ సంవత్సరీకం సందర్భంగా తిరుపతమ్మ చిత్రపటానికి గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతల రమేష్ గౌడ్ , గీసుకొండ మాజీ ఎంపీపీ టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ భీమ గాని సౌజన్య రామచందర్ గౌడ్ బిసి సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జి సోల్తి సారయ్య గౌడ్ కత్తి మల్లయ్య గౌడ్ , కత్తి జనార్ధన్ గౌడ్ , గురజాల మాజీ సర్పంచ్ గుడి శాల మమతా సదానందం గౌడ్ , కత్తి వెంకన్న గౌడ్ వేముల సాంబయ్య గౌడ్ , గిరిగాని సాంబయ్య గౌడ్ , సుభాష్ గౌడ్ ,గిరగాని చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## మోకు దెబ్బ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి




**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 11:** గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ నూతన సంవత్సరం 2025-26 క్యాలెండర్ ను శనివారం నర్సంపేట ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ నరేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ ఎస్ఐ శ్రావణి, మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ , జాతీయ బీసీ సంక్షేమ సంఘం సోల్తీ సారయ్య గౌడ్ , జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్ సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్ చీకటి చిరంజీవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి ఉత్సవం

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 11:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, కరినగర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సాయంత్రం 6 గంటలకు మకర సంక్రాంతి ఉత్సవ కార్యక్రమం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ నగర సంఘ్ చాలాక్ హనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ గురుద్వార గ్రంధి సర్దార్ జస్బీర్ సింగ్, వక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు ఆదరణీయ బూర్ల దక్షిణామూర్తి జి హాజరవుతారని పేర్కొన్నారు. హిందూ బంధువులు, స్వయం సేవకులు మకర సంక్రాంతి ఉత్సవంలో కుటుంబాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.




## ‘ఆప్-దా’ నుంచి ఫిబ్రవరి 5న విముక్తి



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ‘ఆప్’ను విపత్తు (ఆప్-దా)గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించినప్పటి నుంచి బీజేపీ నేతలు ఆ పదాన్ని విరివిగా వాడుతున్నారు. కేజ్రీవాల్ ఢిల్లీకి మాత్రమే కాకుండా ఆయన పార్టీకి కూడా విపత్తేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఒక చెడు రాజకీయనేతకు ఎన్ని అవలక్షణాలు ఉంటాయే అన్నీ ఆయనకు ఉన్నాయని, ఆయన దేశంలోనే నెంబర్ వన్ అవినీతి నేత అని విమర్శలు గుప్పించారు. శనివారంనాడిక్కడ జేఎల్ఎన్ స్టేడియంలో ఏర్పాటు చేసిన "జుగ్గి బస్తీ ప్రధాన్ సమ్మేళన్"లో అమిత్‌షా పాల్గొన్నారు. "ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదంటూ స్లమ్ వాసుల ఆవేదన, ఆగ్రహం బీజేపీ ఆలకించింది. మీ సమస్యలను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన మంత్రి మోదీ ముందుకు తీసుకెళ్లింది. ఆ సమస్యలన్నింటికీ ఉపశమనం మా మేనిఫెస్టిలో ఉంటుంది. బీజేపీ మేనిఫెస్టో అంటే ప్రధాన మంత్రి గ్యారెటీ. ‘ఆప్-దా’ మేనిఫెస్టో తరహాలా ఉండదు. మేము చేసేదే చెబుతాం" అని అమిత్‌షా అన్నారు.

**ఫిబ్రవరి 5తో విపత్తు వీడుతుంది**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగే ఫిబ్రవరి 5వ తేదీతో ‘ఆప్-దా’ నుంచి ప్రజలకు విముక్తి లభిస్తుందని అమిత్‌షా జోస్యం చెప్పారు. అవినీతికి వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించిన వాళ్లే (ఆప్) అవినీతి రికార్డులన్నింటినీ బద్ధలు కొట్టారని, ఢిల్లీకి ‘ఆప్’ ఒక విపత్తు అయితే, అరవింద్ కేజ్రీవాల్ సొంత పార్టీకి (ఆప్)కి కూడా విపత్తేనని వ్యాఖ్యానించారు.

## రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చు

**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే తమకు స్నేహితుడని తెలిపారు. అయితే శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన ఠాక్రేలతో బీజేపీ సంబంధం గురించి మీడియాతో దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడారు. ‘గతంలో ఉద్ధవ్ ఠాక్రే హితుడు. ఇప్పుడు రాజ్ ఠాక్రే ఒక స్నేహితుడు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు’ అని అన్నారు. కాగా, అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఉద్ధవ్ ఠాక్రేను కలవడం గురించి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వివరణ ఇచ్చారు. ప్రతీకార రాజకీయాలకు తాను పాల్పడనని తెలిపారు. అందరి నాయకులతో సానుకూలంగా వ్యవహరిస్తానని అన్నారు. మరోవైపు ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ఇటీవల ఆర్ఎస్ఎస్‌ను ప్రశంసించడంపై దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఆయన చాలా తెలివైన వారని అన్నారు. ప్రతిపక్షాలు ప్రచారం చేసిన అబద్ధాలను ఆర్ఎస్ఎస్ ఎలా అధిగమించిందో అన్నది అనుభవజ్ఞుడైన ఆ నేత గ్రహించారని తెలిపారు. శరద్ పవార్, అజిత్ పవార్ తిరిగి కలుస్తారన్న ఊహాగానాలపై మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చని అన్నారు.

## ఈసారి పొత్తుల్లేవు, సోలోగానే పోటీ

**ముంబై:** ‘ఇండియా’ కూటమిలో ఉద్రికతల వేళ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి శివసేన కీలక ప్రకటన చేసింది. ఈ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ శనివారంనాడు ప్రకటించారు. ఇదే విషయాన్ని నాగపూర్ పార్టీ చీఫ్ ప్రమోద్ మన్మోడేతో ఇప్పుడే చర్చించినట్టు చెప్పారు. "ముంబై, నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేము సొంతంగానే పోటీ చేస్తున్నాం. ఏది జరిగితే అది జరుగుతుంది. మేము మా అంతగా మేమే పోటీకి వెళ్లాలని నిశ్చయించుకున్నాం. నాగపూర్‌లో సొంతంగానే పోటీ చేస్తాం. ఉద్ధవ్ థాకరే సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇప్పుడే సిటీ శివసేన చీఫ్ ప్రమోద్ మన్మోడేతో దీనిపై చర్చించా" అని మీడియాతో మాట్లాడుతూ రౌత్ చెప్పారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల కారణంగా పార్టీ కార్యకర్తలకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాలేదని, ఆ ప్రభావం పార్టీపై, ప్రధానంగా పార్టీ ఎదుగుదలపై పడిందని రౌత్ అన్నారు. ఆ దృష్ట్యా మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పరిషత్, నాగపూర్ పంచాయతీ ఎన్నికల్లో సొంతంగానో పోటీ చేసి పార్టీని పటిష్టం చేయాలనుకుంటున్నట్టు చెప్పారు.

**కాంగ్రెస్‌దే బాధ్యత**

2024 సార్వత్రిక ఎన్నికల కోసం ‘ఇండియా’ కూటమి ఏర్పాటు చేసిన మాట నిజమని, అయితే ఎన్నికలు పూర్తయిన తర్వాత కూటమి ఒక్కసారి కూడా సమావేశం కాలేదని రౌత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి సమావేశానికి పిలుపునివ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. ‘ఇండియా’ కూటమి ప్రస్తుతం పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, ఆప్ ఇప్పుడు ప్రత్యర్థులుగా ఫిబ్రవరి 5న జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తలబడుతున్నాయి. దీనికితోడు కూటమిలో భాగస్వాములుగా ఉన్న అఖిలేష్ యాదవ్ సమాజ్‌వాదీ పార్టీ, మమతా బెనర్జీ టీఎంసీ బహిరంగంగానే ఢిల్లీ ఎన్నికల్లో ‘ఆప్’కు మద్దతు ప్రకటించాయి.

## చలికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోండి..
## జర్నలిస్టులకు ప్రధాని మోదీ సూచన

జర్నలిస్ట్ మిత్రులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక సూచన చేశారు. ప్రస్తుతం చలికాలం దృష్ట్యా అనారోగ్యం బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌కు హాజరయ్యేందుకు వచ్చిన ప్రధాని మోదీ.. కారు దిగి నేరుగా జర్నలిస్ట్‌ల వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న జర్నలిస్టులతో మాట్లాడారు. ముందుగా వారందరికీ నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు స్వామి వివేకానంద
# జయంతి సందర్భంగా మా అక్షర మాల



యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి శ్రీ స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా సుసంపన్నంగా విరాజిల్ల వలసిన మన దేశం బ్రిటిష్ వారి కబంద హస్తాల్లో నలిగిపోతున్న రోజులవి, భారతీయులంతా నిరాశ నిస్పృహల చీకట్లలో బ్రతుకున్న కాలమది. అదిగో అలాంటి సమయంలో సూర్యుడు సరికొత్త రూపంలో కలకత్తా లో ఉదయించాడు. భయమంటే తెలియని కళ్ళు, తేజస్సుతో నిండిపోయిన మొఖం గంభీరమైన గొంతు, బలిష్టమైన శరీరం, దేశ భక్తికి నిలువెత్తు రూపం ఆయనే స్వామి వివేకానంద కుల, మత, జాతి, లింగ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఆదర్శం ఆయన. ఇండియాలోని యువతకు రోల్ మోడల్.

**హిందూ ధర్మ గొప్పతనం, విశిష్టతలను జగద్విదితం చేసిన స్వామి వివేకానంద.**

విష వలయపు పాశ్చాత్య సంస్కృతి పెచ్చరిల్లుతున్న కాలంలో హిందూ ధర్మ ఉత్కృష్ట, జీవన విధానం, జగత్ కళ్యాణం కోసం భారతీయ సనాతన సంస్కృతి ఆవశ్యకత, జగద్గురువుగా భారతదేశ స్థానములను విశ్వవ్యాప్తం చేసిన మహనీయులు స్వామి వివేకానంద. మీ జీవితంలో సవాళ్లను స్వీకరించండి. గెలుపోటములు ద్వారా మార్గ నిర్దేశనం చేయవచ్చు అంటూ యువతకు స్ఫూర్తి రగిలించిన స్వామి వివేకానంద జయంతి. అది మంది మంచి కోసం ఒకసారి తలవంచినా తప్పలేదు కానీ ఒకరి మెప్పు కోసం మీ వ్యక్తిత్వాన్ని మాత్రం తాకట్టు పెట్టకండి..ధైర్యం మన ఆయుధం అయినప్పుడు లక్ష్యం చిన్నదయి విజయం మనకు బానిస అవుతుంది .. ఒకానోక సమయంలో ఈ ప్రపంచాన్ని సైతం ఓడించాడానికి సిద్దంగా ఉండాలి అంతటి ధైర్యం మనలో ఉండాలి.. ప్రపంచంలో ఏ మహాపురుషుని జీవితాన్ని అయినా, ఆయన సాధించిన విజయాలు నైనా అర్థం చేసుకోవాలంటే ఆ మహా పురుషుడు జన్మించే నాటికి ఆ దేశంలో ఉన్న పరిస్థితులను మనం అవగాహన చేసుకోవాలి. అప్పుడే ఆ మహాపురుషుడు అప్పటి పరిస్థితులను చక్కదిద్దేందుకు చేసిన ప్రయత్నాలను మనం అవగతం చేసుకోగలం. మన దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో ఒక మహా పురుషుల పరంపర జన్మించింది. వారంతా ఒక్కో విషయంలో ఒక్కో పరివర్తన తీసుకొని వచ్చేందుకు తమ జీవితాలను సమర్పించారు. ఆధ్యాత్మిక ప్రాధాన్యత అనేది వివేకానంద బోధనల యొక్క ప్రధాన అంశం, దీని ద్వారా మానవులు తమ జీవితంలోని ప్రతి రంగంలో విజయం సాధించగలరు. అయినప్పటికీ, అతను ప్రజలను, ముఖ్యంగా యువతను, హేతువును ఎప్పటికీ విడిచిపెట్టవద్దని కోరాడు. బదులుగా, అతను తన తత్వశాస్త్రం, ఆలోచనలు మరియు జీవిత పనిని కారణం యొక్క ఆవరణలో ఉంచాడు. అతను ప్రతిపాదించిన మూడు జ్ఞాన సాధనాలు ప్రవృత్తులు, కారణం మరియు ప్రేరణ. చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంటులో హిందూ మతానికి ప్రాతినిధ్యం వహించిన వివేకానంద జీవితం అద్భుతమైన మలుపు తిరిగింది. "అమెరికా సోదరీమణులు మరియు సోదరులు" అని సభను ఉద్దేశించి ప్రసంగించిన అతని విద్యుదీకరణ ప్రసంగం భారతదేశం యొక్క గొప్ప ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. అతను ప్రతి వ్యక్తిలో సహనం, అంగీకారం మరియు ఆధ్యాత్మిక సాక్షాత్కారానికి గల సంభావ్యత యొక్క హిందూ మతం యొక్క సార్వత్రిక సందేశాన్ని ప్రదర్శిస్తూ వాగ్ధాటి మరియు దృఢ నిశ్చయంతో మాట్లాడాడు. యువత సమాజానికి చేస్తున్న కృషిని గుర్తుచేసే రోజు. ఈ రోజు యువతను పట్టుదలతో ప్రోత్సహించడం మరియు జీవితంలో గొప్ప లక్ష్యాలను సాధించడం కోసం కూడా ఉద్దేశించబడింది. దేశంలోని యువత మంచి కోసం తమను తాము అంకితం చేసుకుంటే దేశం తప్పకుండా అభివృద్ధి చెందుతుంది. ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం"లేవండి.. మేలుకోండి.. గమ్యం చేరే వరకు విశ్రమించకండి’ వంటి వివేకానంద సూక్తులు ఇప్పటికీ ఎంతో మంది యువతకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. నేడు ఆయన

# ఢిల్లీ ఎన్నికల్లో ఓబీసీ ఫైట్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 26 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కానీ అంతకు ముందే రాజధాని ఢిల్లీలో రాజకీయ గందరగోళం నెలకొంది. జాట్ కమ్యూనిటీని కేంద్రంలోని ఓబీసీ జాబితాలో చేర్చాలని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు.ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఒక లేఖ రాశారు. ఈ లేఖలో జాట్ కమ్యూనిటీని కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది మాత్రమే కాదు ప్రధాని మోడీ ‘జాట్ సమాజానికి’ ద్రోహం చేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో ఓబీసీ హోదా ఉన్న జాట్లను ఇతర అన్ని కులాలను కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని కేజ్రీవాల్ అన్నారు.ఏ కులాన్ని అయినా ఓబీసీ జాబితాలో చేర్చే ప్రక్రియ ఏమిటో తెలుసా.. సమాచారం ప్రకారం, ఏదైనా కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలంటే లోక్‌సభ , రాజ్యసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సి ఉంటుంది. ఆ తరువాత బిల్లు చివరకు రాష్ట్రపతికి వెళుతుంది. అక్కడి నుండి, రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత ఆ బిల్లును అమలు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది.దేశంలో కొత్త చట్టం తీసుకురావాలంటే లోక్‌సభ, రాజ్యసభలో బిల్లును ఆమోదించాల్సిన విధానం. అదేవిధంగా, ఓబీసీలో కొత్త కులాన్ని చేర్చడానికి, బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా కొత్త చట్టాన్ని తీసుకురావాలి. ప్రభుత్వం ఏదైనా కులాన్ని ఓబీసీలో చేర్చడానికి బిల్లు తీసుకురావాల్సి వస్తే, ముందుగా ఆ విషయంపై సాధారణ ప్రజలు, దాని నిపుణులు, తదితరులు అభిప్రాయాన్ని తీసుకుంటారు. అభిప్రాయాలను స్వీకరించిన



తర్వాత అందులో వచ్చిన సూచనల ఆధారంగా నిపుణుల బృందం ద్వారా ప్రభుత్వం దానిని రూపొందిస్తుంది. ముసాయిదాను రూపొందించిన తర్వాత, దానిని న్యాయ మంత్రిత్వ శాఖకు పంపుతారు. అక్కడ బిల్లు చెల్లుబాటు, చట్టపరమైన అంశాలను పరిశీలిస్తారు.దీని తరువాత బిల్లును మంత్రివర్గానికి పంపుతారు. మంత్రివర్గం ఆమోదించిన తర్వాత, బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతారు. దేశంలోని ఉభయ సభలలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దానిని రాష్ట్రపతికి పంపుతారు.రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత, బిల్లుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. ఆ తరువాత ఆ కులం ఓబీసీ జాబితాలో చేర్చబడుతుంది.

**బీజేపీ సీఎం అభ్యర్థి ఆయనే.. కేజ్రీ వెల్లడి**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై ‘ఆప్’ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన క్లెయిమ్ చేశారు. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా రమేష్ బిధూరిని అధికారికంగా ఆ పార్టీ ఒకటి, రెండ్రోజుల్లో ప్రకటించనున్నట్టు తనకు తెలిసిందని కేజ్రీవాల్ చెప్పారు. "రమేష్ బిధూరిని సీఎం అభ్యర్థిగా ఒకటి రెండ్రోజుల్లో బీజేపీ ప్రకటించనున్నట్టు మాకు సమాచారం ఉంది. రమేష్ బిధూరికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఒక ఎంపీగా ఆయన ఢిల్లీ అభివృద్ధికి ఏం చేశారో, ఢిల్లీ పట్ల ఆయన విజన్ ఏమిటో చెప్పాలి" అని కేజ్రీవాల్ తెలిపారు. అధికారంగా బిధూరి పేరు ప్రకటించిన తర్వాత బీజేపీ, ఆప్ ముఖ్యమంత్రుల మధ్య ఢిల్లీ ప్రజల ముందు డిబేట్ కూడా ఉండాలని అన్నారు.

**15 రోజుల్లో 13,000 మంది కొత్త ఓటర్లు**

అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితాలో కొత్తగా భారీ సంఖ్యలో ఓటర్లు నమోదు కావడంపై కేజ్రీవాల్ మరోసారి ఆందోళన వ్యక్తం చేశారు. గత డిసెంబర్ 15, జనవరి 8వ తేదీ మధ్య 15 రోజుల కాలంలో 13,000 కొత్త ఓటర్లు వచ్చి చేశారని చెప్పారు. పొరుగు రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి కొత్త ఓటర్లను తెచ్చారని, ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు బిజేపీ పథకం ప్రకారం ముందుకు వెళ్తోందని ఆరోపించారు. "ఇంత తక్కువ వ్యవధిలో 13,000 కొత్త ఓటర్లు ఎలా ప్రత్యక్షమయ్యారు. ఫేక్ ఓటర్ రిజిస్ట్రేషన్ కోసం యూపీ, బీహార్ నుంచి ఈ ఓటర్లను పట్టుకొచ్చారు. ఈ చర్య ఎన్నికల ప్రక్రియలను బలహీనపరుస్తుంది" అని ఆయన అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించనున్నారు.

# బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో కట్టల కట్టల డబ్బులు

**భోపాల్ :** సినిమాల్లో చూపించినట్టుగానే గత కొంతకాలంగా మన దేశంలో కొంత మంది ప్రజాప్రతినిధుల ఇంట్లో భారీగా డబ్బు, నగదు, బాండ్లు లభ్యమవుతున్నాయి. ఆ మధ్య జార్ఖండ్ రాష్ట్రంలో హోం మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ( సోదాలు ( చేసింది.. ఆ సమయంలో అతని వద్ద భారీగా నగదు, బంగారం లభ్యమయింది.. దీంతో అధికారులకు దిమ్మతిరిగినంత పని అయింది.తాజాగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ కి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే హరి వంశ్ సింగ్ రాథోడ్ ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు జరిపారు. అలా సోదాలకు వెళ్లిన అధికారులకు దిమ్మతిరిగే షాక్ తగిలింది. అక్కడి దృశ్యాలు చూసి వారికి ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది. అక్కడ బంగారం చూస్తే కేజీఎఫ్ గోల్డ్ మైన్ కనిపించింది. నగదును చూస్తే.. ఆర్బీఐ మింట్ కాంపౌండ్ దర్శనమిచ్చింది. ఎందుకంటే అక్కడ ఆ స్థాయిలో నిలువలు ఉన్నాయి కాబట్టి.. బంగారం, కట్టల కొద్ది నగదు, వాహనాలు మాత్రమే కాదు అక్కడ ఉన్న మూడు మొసళ్ళను చూసి అధికారులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.గత ఆదివారం నుంచి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి. ఇతడితో పాటు మాజీ కౌన్సిలర్ రాజేష్ కేసర్వాణి ఇంట్లోనూ ఐటీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. జాతీయ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం సుమారు 155 కోట్ల రూపాయల పన్నును బిజెపి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఎగవేసినట్టు సమాచారం. మాజీ ఎమ్మెల్యే ఇంట్లో మూడు కోట్ల నదులతో పాటు బంగారం, వెండిని అధికారులు స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. బంగారం, వెండి విలువ కోట్లలో ఉంటుందట.మాజీ ఎమ్మెల్యే రాథోడ్, కేశర్వాణి ఇద్దరూ బీడీల వ్యాపారం చేసేవారు. ఇందులో కేశర్వాణి 140 కోట్ల వరకు పన్ను ఎగవేశారట. అయితే దానికి



సంబంధించిన దస్త్రాలను సోదాల సమయంలో ఐటీ అధికారులు గుర్తించారు. మరోవైపు కేశర్వాణి స్థిరాస్తి వ్యాపారంలో కూడా ఉన్నాడు.. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంటికి వెళ్ళినప్పుడు ఐటి శాఖ అధికారులకు ఒక చిన్న కుంటలో మొసళ్ళుకనిపించడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. వాటిని చూసి వారు వెంటనే అప్రమత్తమయ్యారు. కేశర్వాణి ఇంట్లో విలాసవంతమైన వాహనాలు ఉన్నాయి. పని కూడా బినామీ పేర్లతో ఉన్నాయి. రవాణా శాఖ నుంచి సమాచారం సేకరించి ఆ వాహనాల వివరాలను అధికారులు ఆరా తీస్తున్నారు.. ఇక ఇదే రాష్ట్రంలోని సాగర్ జిల్లాలో రాథోడ్ మొదట్లో వ్యాపారం చేసేవారు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంత్రి పదవి కోసం తీవ్రంగా కృషి చేశారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. రాథోడ్ తండ్రి హర్నాం సింగ్ రాథోడ్ గతంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో కీలకమైన మంత్రిగా పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆయన భారీగా డబ్బు సంపాదించారు. తన తండ్రి సంపాదించిన డబ్బు ద్వారా బీడీల వ్యాపారం చేసిన రాథోడ్.. ఆ తర్వాత అంచలంచలుగా ఎదిగాడు. చివరికి ఐటీ అధికారులకు ఇలా చిక్కాడు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com